అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 18 ఫిబ్రవరి 2024 పేజీలు : 04


# పెద్దాయనను విమర్శిస్తే సహించేదిలేదు

**- రఘువీరాపై వైసిపి నాయకుల ఆగ్రహం**



విలేకరులతో మాట్లాడుతున్న వేణురెడ్డి

**హిందూపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

పెద్దాయన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై మాజీ మంత్రి రఘువీరారెడ్డి విమర్శలు చేస్తే సహించేదిలేదని వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల మీడియాతో రఘువీరా మాట్లాడుతూ హంతకులు, కాంగ్రెస్‌ను ఖూనీ చేసిన వారు అంటూ పరోక్షంగా మంత్రి పెద్దిరెడ్డిపై ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. దీంతో స్థానిక వైసిపి నాయకులు రఘువీరా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. పెద్దాయనపై అలాంటి కేసులు వున్నాయని నిరూపిస్తే గుండు కొట్టించుకుంటానని సవాల్ చేశారు. గతంలో స్థానిక నవీన్‌నిశ్చల్ టికెట్ రాకుండా చేసి హిందూపురంలో కాంగ్రెస్ పార్టీ గెలవకుండా వుండడానికి ప్రధాన కారకుడు రఘువీరారెడ్డి అని ఆరోపించారు. సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రఘువీరారెడ్డి వ్యాఖ్యలు సరైనవి కావని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విభజన పాపం ఆనాడు అధికారంలో వున్న కాంగ్రెస్ పాలకులదేనని 5 కోట్ల ఆంధ్రుల గొంతు కోసి క్షమించరాని నేరం కాంగ్రెస్ చేసిందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి హనుమంతరెడ్డి, శ్రీరామరెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, గిరీష్, నాగరాజు, మార్కెట్‌యార్డు ఆర్‌కె ఖలీల్, వైస్‌చైర్మన్ మహేంద్రరెడ్డి, మండల కన్వీనర్ రాము, చలివెందుల రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.
















# వైసిపి కార్యకర్తలకు ఆదరణ కరువు

**- సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కార్యకర్తల కష్టాలు పరిశీలించేనా ?- నేడు సిఎం జిల్లా పర్యటన**

**అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త బ్యూరో**



వైసిపి కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి, వైఎస్ కుటుంబం అంటే ఎంతో అభిమానం వారిలో ఉంది. పార్టీ అధికారంలో లేనప్పుడు ఎన్నో వ్యయ ప్రయాసలు పడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన తరువాత తమను ఆదరించేవారు లేరని నైరాశ్యంలో ఉన్న కార్యకర్తలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నేటి జిల్లా పర్యటనలో భరోసా కల్పిసా_ఠరన్న నేపథ్యంలో వైసిపి కార్యకర్తల మనోగతంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం. వైఎస్ కుటుంబం కోసం ఎంతటి త్యాగాలైనా చేసేందుకు వైసిపి కార్యకర్తలు ఉన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచేందుకు వారున్నారు. అయితే వైసిపి కార్యకర్తల్లో ఎక్కడ చూసినా వారిలో తెలియని అసంతృప్తి వ్యక్తం అవుతోంది. వైసిపి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తిఅయినా తమకు సరిగా న్యాయం జరగడం లేదని తమ గురించి పార్టీ ముఖ్యులు పట్టించుకోలేదని వారిలో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. వైసిపి అధికారంలోకి వచ్చేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయ్యేందుకు నియోజకవర్గాల్లో ఎందరో కార్యకర్తలు, ద్వితియశ్రేణి నాయకులు సొంత డబ్బులు కూడా వెచ్చించి ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డిన వారు ఉన్నారు. ఎన్నికల్లో గెలిచిన తరువాత ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోలేదని వైసిపి కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని రెండు లోక్‌సభ స్థానాల్లో 14 శాసనసభ స్థానాల్లో 12 శాసనసభ స్థానాలు వైసిపి గెలిచేందుకు వైసిపి కార్యకర్తలు కూడా కీలకంగా పనిచేశారు. రాయలసీమలో బిసి ఓటుబ్యాంకు ఎక్కువగా ఉండి టిడిపి బలంగా ఉన్న జిల్లాల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా ఒకటి ఈ పరిస్థితుల్లో గత ఎన్నికల్లో తెలుగుదేశానికి దిమ్మతిరిగే విధంగా వైసిపి ఫలితాలు వచ్చాయి. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక తమకు సరిగా గుర్తింపు లేదని తమ గురించి పట్టించుకునే వారే కరువయ్యారని, ఎమ్మెల్యేలు మంత్రులు బాగున్నారని మా పరిస్థితే బాలేదని పలువురు వైసిపి కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు మినహా మెజార్టీ ఎమ్మెల్యేలు కార్యకర్తల గురించి పట్టించుకోలేదని వార సొంత లాభం చూసుకున్నారని ఇట్లాఅయితే ఎలా అని వైసిపి కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. టిడిపి హయాంలో ఆ పార్టీ కార్యకర్తలు ఆర్థికంగా బలపడేందుకు, అధికారుల వద్ద తమ పనుల జరిగేందుకు ఎక్కువ అవకాశాలు ఉండేవని పలు చోట్ల టిడిపి కార్యకర్తలు వారి ప్రభుత్వాల్లో బాలా లబ్ధిపొందిన సంఘటనలు ఎన్నో గ్రామాల్లో కల్లకు కట్టినట్లు కన్పిస్తాయని ఇప్పుడు వైసిపి ప్రభుత్వంలో మాకు సరైన గుర్తింపు దక్కలేదని పలువురు వైసిపి కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నికలు వచ్చిందంటే గ్రామాల్లో పోలింగ్ ఏజంట్లుగా కూర్చోవాలనుకున్నా, పోల్ మేనేజ్‌మెంట్ చేయాలనుకున్నా ఏ పార్టీకైనా కార్యకర్తలే కీలకంగా పనిచేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వైసిపి ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత కొత్త విధానాల వల్ల ఒక వైపు తమ పనులు జరగడం లేదు మరో వైపు ఎమ్మెల్యేలు, మంత్రులు తగిన గుర్తింపు ఇవ్వడంలేదని కార్యకర్తల్లో అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ఇదే సమయంలో

మిగతా 2లో...

# అందరి కళ్లు రాప్తాడు సిద్ధం సభ పైనే

**- సీఎం ఏమి హామీలు ఇస్తాడు అన్నదే అందరిలో చర్చ - సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న వైసీపీ నేతలు**

**- ఈ సభ ద్వారా ప్రజలంతా వైసీపీకి ఆకిర్షతులవుతారు అంటున్న మంత్రి పెద్దిరెడ్డి మాటలకు అర్థం ఏంటి..?**

**- నేడు రాయలసీమ జిల్లాల నుంచి భారీగా కార్యకర్తల సమీకరణ**








సిద్ధం సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ, సిద్ధం సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇతర వైసీపీ నాయకులు

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారి పక్కన ఆదివారం వైఎస్‌ఆర్‌సిపి ఆధ్వర్యంలో జరిగే సిద్ధం సభకు సర్వం సిద్ధం చేశారు. జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఇతర నేతలు గత వారం రోజులుగా ఏర్పాట్లు చేసి సభ నిర్వహణకు సిద్ధం చేశారు. సభ నిర్వహణ ద్వారా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసు అధికారులు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ట్రాఫిక్ సమస్యలు తగు ఏర్పాట్లు చేసి ఆదేశాలు ఇచ్చారు. రాప్తాడులో జరిగే సిద్ధం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వైసీపీ కార్యకర్తలకు రాబోయే ఎన్నికల దృష్టిలో ఉంచుకొని దిశా నిర్దేశం చేయనున్నారు. ఈ సభ ద్వారా ఎన్నికలు ఊపందుకుంటాయని, రాష్ట్ర ప్రజలంతా ఇంకా ఎక్కువ వైసీపీకి ఆకర్షితులు అవుతారని మంత్రి శనివారం విలేకరులతో చెప్పడం ద్వారా ఈ సభలో సీఎం ఏమి హామీలు ఇస్తారు అన్నది చర్చనీయాంశంగా మారింది. రాబోయే ఎన్నికల్లో వైసీపీ జనంలోకి వెళ్లేందుకు కొత్త హామీలు ఏమైనా ఇస్తాడా..? ఎన్నికల మేనిఫెస్టో ఏమైనా ప్రకటిస్తాడా..? రైతుల ఆకట్టుకునేందుకు రుణమాఫీ ఏమైనా ప్రకటిస్తాడా..? ఇంకా ఏమి హామీలు ఇస్తాడు అన్నది వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకుల్లో ఆసక్తి నెలకొంది. పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం తరపున మేలు చేసే విధంగా సీఎం ఏమైనా హామీలు ఇస్తాడా అని కూడా వైసీపీ కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన బిజెపితో జతకట్టి ఎన్నికల బరిలో దిగుతున్నందున ఆయా పార్టీలపై కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విమర్శలు చేసే అవకాశం ఉంది. కాగా రాప్తాడులో ఆదివారం జరగనున్న సిద్ధం సభ ఏర్పాట్లను సీఎం టూర్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ తలసీల రఘురామ్, మంత్రి ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రాథమిక విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి తదితర జిల్లా వైసీపీ నేతలతో కలిసి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, డిసిఎంఎస్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, శింగనమల వైసీపీ సమన్వయకర్త వీరాంజినేయులు, వైసీపీ నాయకులు మీసాల రంగన్న, పామిడి వీరాంజినేయులు, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, చవ్వా రాజశేఖర్‌రెడ్డి, తరిమెల గోకుల్‌నాథ్‌రెడ్డి, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి నాగరాజు, వైసీపీ మహిళా నాయకురాళ్లు మంజుళ, శ్రీదేవి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్‌మోహన్‌రెడ్డి...

# నాలుగు అంశాలకు మీరు సిద్ధమా..

**- రఘువీర్ సూటి ప్రశ్న**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి

**మడకశిర టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం సిద్ధం సభకు విచ్చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు సంబంధించిన నాలుగు అంశాలపై సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉ న్నారా అంటూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ప్రశ్నించారు. శనివారం మడకశిరలోని నీలకంఠ కోల్డ్‌స్టోరేజ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా వాసిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు అంశాలకు సమాధానం చెప్పి తీరాలని ఆయన పేర్కొన్నారు. అందులో హంద్రీనీవా ప్రాజెక్టులో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పిన మీరు ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క అంగుళం కూడా ముందుకు తీసుకెళ్లలేదని ఇప్పటికైనా పూర్తి చేసాస్తరా..? చేస్తే ఈ పనిని ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారో దీనికి మీరు సిద్ధమా అంటూ ప్రశ్నించారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం తక్కువ నమోదయ్యే రెండవ జిల్లాగా పేరు పొందిన అనంత పురంలో కరువు జిల్లాను కరువు నుండి నివారించడానికి అనంత ప్రాజెక్టు కింద 7860 కోట్లతో కేంద్రం మంజూరు చేసిన గత ప్రభుత్వం కానీ ప్రస్తుత ప్రభుత్వం కానీ పూర్తి చేయలేదని ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్టును ఎన్ని రో జుల్లో తీసుకొచ్చి వచ్చి అమూలు చేస్తారని ప్రశ్నించారు. అప్పట్లో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టు అమలు కోసం అనంతపురం జిల్లాకు చెందిన అందరు ప్రజా ప్రతినిదులు కలసి 100 కోట్ల రూపాయలు నిధులు సైతం విడుదల చేసి ప్రారంభించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు. మూడవ అంశం రాయదుర్గం నియోజకవర్గంలోని కుదురే ముక్కు వద్ద స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ట్రై పార్టీ అగ్రిమెంట్ సైతం చేసుకున్న నేటికీ టిడిపి ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ అక్కడ పరిశ్రమ నెలకొల్పడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు. అదే విధంగా ఏపిఐఐసి కింద మడకశిర, కళ్యాణదుర్గం కదిరి నియోజకవర్గాల్లో వేలాది ఎకరాలు సేకరించి భూములు సేకరించి సిద్ధంగా ఉంచిన మీరు కానీ, గత ప్రభుత్వం కానీ ఎండుదకు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో పరిశ్రమ ఏర్పాటుపై ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వడానికి మీరు సిద్ధమా అంటూ ఆయన ప్రశ్నించారు. విజయవాడలో పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించి పది లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. కదా అంటూ ఈ ప్రాంతానికి ఎందుకు పరిశ్రమలు తీసుకురాలేదని విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన ముఖ్యమంత్రిని ప్రశ్నించారు.

# మూడురోజుల్లో ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డులు పంపిణీ చేయండి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లాలో ఆరోగ్యశ్రీ కార్డులు కేవలం 16% మాత్రమే పంపిణీ చేశారని మిగిలిన వాటిని ఈ నెల 19వ తేదిలోపు మూడురోజుల్లో పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి టెలీ కాన్ఫరెన్స్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, డిఆర్‌ఓ కొండయ్య, జిల్లా అధికారులతో కలసి నిర్వహించారు. ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ కులగణన, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఎన్నికలకు సంబంధించి క్లైములు తదితర వాటిపై సంయుక్త కలెక్టర్‌తోకలసి సమీక్షించారు. జిల్లాలో నవరత్నాలు,పేదలందరికీ ఇళ్ళు పథకం క్రింద లబ్ధిదారుల ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ కార్యక్రమం అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో జరగవలసి ఉందని, ఇప్పటి వరకు 75% రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. ధర్మవరం డివిజన్ పురోగతి సాధించాలని, సంబంధిత ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు మున్సిపల్ కమీషనర్లువారి పరిధిలోని వార్డు, గ్రామ సచివాలయాలను సందర్శించి అక్కడ రిజిస్ట్రేషన్ పనులు ఎలా జరుగుతున్నాయో గమనించాలన్నారు. గతనెల జనవరి 22న తుదిజాబితా విడుదల చేసిన తరువాత సుమారు జిల్లాలో 40 వేల క్లైమ్స్ ఉన్నాయని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. క్లైమ్స్ ఏవైనా తొలగించాలంటేఖచ్చితంగా జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తీసుకుపోయి వారి అనుమతితో మాత్రమే తొలగించాలని, క్లైముల ఆడిషన్ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలోనే అన్నిరికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి పూర్తిచేయాలన్నారు. ప్రతి ఒక్క క్లైమ్‌ను ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకే పరిష్కరించాలన్నారు. 18 నుండి 21 సంత్సరాలలోపు యువత తమ స్కూల్ సర్టిఫికెట్, ఆధార్, బర్త్ సర్టిఫికెట్‌ను ఈఆర్‌ఓలు పరిశీలించిన తరువాతనే జిల్లా కలెక్టరేట్ నందు వెరిఫై చేయించుకోవాలన్నారు. పారం-7కు సంబంధించి డబుల్ ఎంట్రీలు, డూప్లికేట్,మరణించిన వాటిని మళ్ళీ ఒక్కసారి పరిశీలించాలని, ఫారం-8కు సంబంధించి తహాశీల్దార్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఫారం6,7,8 లను ఇతరులపై ఆధార పడకుండా తహాశీల్దార్లు స్వయంగా అప్‌లోడ్ చేయాలన్నారు. మీ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఈఆర్‌ఓ, ఆర్‌ఓ, ఎఇఆర్‌ఓ, బిఎల్‌లో, ఎస్‌హెచ్‌ఓల హోదా మరియుఫోన్ నెంబర్లను పేయింటింగ్ వేయించాలని తహశీల్దార్‌లనూ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, కదిరి, ధర్మవరం, పుట్టపర్తి ఆర్‌డిఓలు, తహాశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, మండలాల ప్రత్యేక అధికారులు, డిఎల్‌డిఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వైఎస్సార్‌సీ, టిడిపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనే

**- పార్టీ బలపడితే నకిలీ కాంగ్రెస్ నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు**

**- ఏపిలో ఇండియా కూటమి పార్టీలతో పొత్తులకు సన్నాహాలు**

**- 20న వామపక్షాల సమావేశానికి కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానం వచ్చింది**

**- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జెంగా గౌతమ్ వెల్లడి**

**అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త బ్యూరో :**



జెంగా గౌతమ్

రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పొత్తులకు సానుకూలంగా ఉన్నామని ఇండియా కూటమిలోని వామపక్షపార్టీలు ఇతర పార్టీలతో పొత్తులు పెట్టుకునేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెంగా గౌతమ్ వెల్లడించారు. ఈ నెల 20వ తేదీన విజయవాడలో ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై వామపక్ష పార్టీలు సమావేశం ఏర్పాటు చేసుకున్నాయని ఆ సమావేశానికి కాంగ్రెస్‌ను కూడా ఆహ్వానించాయన్నారు. ఆ సమావేశం తరువాత కాంగ్రెస్ పార్టీ కూడా వామపక్ష పార్టీలను ఆహ్వానించి ఏపిలో ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లేందుకు వ్యూహాలు రచిస్తామని ఆయన వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో వైసిపి ఒక కూటమిగా, టిడిపి జనసేన మరో కూటమిగా వస్తే మూడవ కూటమి కింద తాము ఎన్నికల బరిలో దిగుతామని ప్రజల ఆశీస్సులు పొందుతామన్నారు. అనంతపురంలో శనివారం ప్రభాతవార్తకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాయలసీమ వ్యవహారాల ఇన్‌చార్జ్ జెంగా గౌతమ్ పార్టీకి సంబంధించి పలు విషయాలను పంచుకున్నారు. ఈనెల 26వ తేదీన అనంతపురంలో రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ ఏమి చేయబోతున్నది

మిగతా 2లో...


02ATP27_02ATP27.qxd 17-02-2024 PM 11:20 Page 1



## జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం...

### సిద్దం సభకు భారీగా తరలిరండి...మెట్టు

రాయదుర్గం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

జగన్నని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి మనమందరం కృషి చేయాలని రాయదుర్గం వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి వైసీపీ నాయకులు, క్యాకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని తన స్వగృహంలో రాయదుర్గం పట్టణ ముస్లీం సోదరులు, వైస్ ఛైర్మన్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 18వతేదీన జరుగబోయే సార్వత్రిక ఎన్నికల సిద్దం కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి రానున్నారని, ఈ సభకు నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున జనాలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం సుబిక్షంగా ఉండాలన్నా, పేదరిక నిర్మూలన జరగాలంటే మరోసారి జగనన్న అధికారం పీఠమెక్కాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో నియమితులైన నాకు మీ అందరి దీవెనలు ఉండాలని, మళ్లీ నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ వలీబాషా, పట్టణ కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాలలో తూనికలు కొలతల అధికారులు తనిఖీలు...

బొమ్మనహాళ్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



తనిఖీలు నిర్వహిస్తున్న తూనికలు కొలతల అధికారులు.

మండల కేంద్రంలోను మరియు మండలంలో శనివారం తూనికలు కొలతల అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. మండలంలోని కురువల్లి, ఉంతకల్లు క్రాస్ వద్ద ఉన్న ఎరువుల దుఖాణాల్లో, ఎలక్ట్రానిక్ దుకాణాల్లో తనిఖీ చేపట్టారు. వే మిషన్లుకు సీల్ లేకపోవడంతో ఇన్స్పెక్టర్ శంకర్ జరిమానాలు విధించారు. ఇక్కడ వ్యాపారులు వేమిషన్లను కర్ణాటకలోని బళ్లారి నుండి తీసుకువచ్చి సీల్ లేకుండా ఉపయోగిస్తున్నారని తెలిపారు. అలాంటి వాటిని గుర్తించి జరిమానాలు వేస్తున్నామని ఆయన తెలిపారు.

## ప్రొద్దునుంచి సాయంత్రం వరకు కరెంటు లేక ఇబ్బంది పడ్డ శ్రామికులు..

కణేకల్లు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:

మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా శనివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు రాకపోవడంతో కణేకల్లు మండల వ్యాప్తంగా ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఉరవకొండలో కెవి నిర్వహణ పనులు కారణంగా శనివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కానీ ఒంటిగంటకు రావాల్సిన కరెంటు సాయంత్రం ఆరైనా రాకపోవడం వలన కరెంటు పైనే ఆధారపడిన చేతివృత్తి దారులు, టైలర్లు, మేస్త్రీలు, వెల్డర్లు దితర వినియోగదారులు చాలా ఇబ్బంది పడ్డామని తెలిపారు. 10గంటల పోయిన కరెంటు సాయంత్రం 6గంటలు అయినా రాకపోవడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక మంది కార్మికులు పనులు లేక ఇబ్బంది పడ్డామన్నారు.

## పశువుల గడ్డి ఆగ్నికి ఆహుతి

### - రూపాయలు నష్టం...- లబోదిబో అంటున్న రైతు...

కణేకల్లు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



దగ్ధమౌతున్న గడ్డివాము

మండల కేంద్రం మాల్యం గ్రామం నందు శనివారం ప్రమాదవశాత్తు కుంబ రామచంద్రప్పకు చెందిన గడ్డివాముకు నిప్పంటుకొని లక్ష రూపాయలు విలువగల గడ్డి అగ్నికి ఆహుతైంది. పశువుల కోసం గడ్డిని కొనుగోలు చేసి తమ దొడ్డిలో వాము వేసుకోవడం జరిగిందని గడ్డి వాము చుట్టూ కరెంటు వైర్లు గానీ, ట్రాన్స్ ఫార్మర్లు గానీ లేవని ఎలా జరిగిందో అర్థం కావడం లేదని ఆ గ్రామస్థులు వాపోయారు. ఎవరైనా కావాలని నిప్పంటించారా, లేక ప్రమాదవశాత్తు బీడి సిగరేట్టు తాగి వేశారా పోలీసుల విచారణలో బయటపడాలని గ్రామస్థులు తెలిపారు. లక్ష రూపాయలు విలువ గల పశుగ్రాసం ఆగ్నికి ఆహుతి కావడంతో రైతు రామచంద్రప్ప లబోదిబో అంటున్నాడు. ప్రభుత్వం స్పందించి రైతు రామచంద్రప్పకు న్యాయం జరిగేలా చూడాలని ఆగ్రామస్థులు కోరుతున్నారు.

## రెండు సంవత్సరాలు కావస్తున్నా పరిష్కారం కానీ విద్యుత్ సమస్యలు...

### సచివాలయం ఉద్యోగి లంచం పై విచారణ చేయండి... ఎంపిటిసి ఓబుల కాంతమ్మ

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



ఉద్యోగి లంచంపై ప్రశ్నిస్తున్న ఎంపిటిసి ఓబుల కాంతమ్మ..

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సాధారణ సర్వసభ్య సమావేశం కార్యక్రమం ఎంపిపి భవాని అధ్యక్షతన నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభమైన సర్వసభ్య సమావేశం ఆలస్యంగా ప్రారంభించారు. ఆయాశాఖల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలందరికి ఇల్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆర్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మండల వ్యాప్తంగా ఆయా శాఖల వారీగా కార్యక్రమాలను అధికారులు తెలిపారు. ఆయా గ్రామాలలో తాళ్లకెర, కలుగోడు, బేలోడు, వీరాపురం, మారెంపల్లి, గుమ్మఘట్ట, గోనబావి ఎక్కువ శాతం నీటి కొరత సమస్యను సభ్యులు సభ దృష్టికి తీసుకుని వచ్చారు. అదే విధంగా విద్యుత్ సమస్యలు కూడా పరిష్కారం కాకుండా సంవత్సరాల తరబడి సభలో ఎన్నో మార్లు విన్నవించుకున్న పరిష్కారానికి మార్గం ఏది అంటూ ప్రశ్నించారు. కలుగోడు ఎంపిటిసి ఓబుల కాంతమ్మ మాట్లాడుతూ కలుగోడు పంచాయితీలో సచివాలయం ఉద్యోగి లంచం పై విచారణ చేసి అదనిని తొలగించాలని తెలిపారు. ఎంపిడిఓ స్పందిస్తూ విచారణ చేస్తామని సమాధానం ఇచ్చారు. గత రెండు సంవత్సరాలకు గాను వచ్చిన నిధులు ఏ పంచాయితీలకు ఎంత కేటాయించినారు మాకు తెలమని సభ్యులు ఎంపిడిఓను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి, వైస్ ఎంపిపి రామకృష్ణారెడ్డి, సిరిగే జయమ్మ, ఆయా శాఖల మండల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

మున్సిపాలిటీ పరిధిలోని ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని శనివారం కార్మిక సంఘం ఆధ్వర్యంలో కమీషనర్ చాంబర్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఎస్ఎఫ్ఐ నాయకులు బాబావలి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు ఇంటి పట్టాల కోసం మంజూరు చేసుకున్నారని అయితే వాటిని ఆన్‌లైన్ చేసి లబ్దిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో రమణ, పెద్దన్న, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్

లేపాక్షి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

మండలంలోని పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్బంగా పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో 23 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి కనీస సౌకర్యాలు పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట ఎంఇఒ నాగరాజు, పలువురు అధికారులు వున్నారు.

## కోడి శ్రీరంగనాథస్వామికి దీపోత్సవం



దీపోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మండలంలోని సిరివారం గ్రామంలో వెలసిన కోడి శ్రీరంగనాథస్వామికి సిరివారం గ్రామ మహిళలు దీపోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కోడి శ్రీరంగనాథస్వామి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా స్వామివారికి ఉదయం అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ సందర్బంగా భక్తజన సందోహం నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఉపవాసదీక్షతో దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ ఇళ్ల నుండి ప్రత్యేకంగా అలంకరించిన దీపాలను గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ రామచంద్రరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి నాయకుడు లక్ష్మినారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

చిలమత్తూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



లక్ష్మినారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

మండలంలోని టిడిపి సీనియర్ నాయకుడు లక్ష్మినారాయణరెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు, కుటుంబసభ్యుల నడుమ అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఆయనకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియచేసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్బంగా అభిమానులు, టిడిపి నాయకులు మాట్లాడుతూ నిబ్దదత గత నాయకునిగా ప్రజా సేవ కోసం సొంత భూములను విక్రయించి రాజకీయం చేసి ఓటమి ఎరుగని నాయకునిగా ప్రజల్లో, పార్టీలో సుస్థిరస్థానం లక్ష్మినారాయణరెడ్డికే సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కిషోర్, మహేష్, వెంకటనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 20న వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం...

గుమ్మఘట్ట, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త:



ఎంపిడిఓ గౌరీ దేవి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని గ్రామ వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 20వ తేదీన సాయంత్రం మూడు గంటలకు ఉంటుందని ఎంపిడిఓ ఎం.గౌరీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాపు రామచంద్రారెడ్డి, నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామ సచివాలయ వాలంటీర్లు హాజరు కావాలని ఆమె తెలిపారు.

## సాహితీ దిగ్గజం, పద్మశ్రీ ఆశవాది ప్రకాష్‌రావు మూడవ వర్దంతి ఘనంగా శ్రద్దాంజలి

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సాహితీ దిగ్గజం, పద్మశ్రీ ఆశవాది ప్రకాష్‌రావు

రాష్ట్ర ఉత్తమ సామాజికసేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి అనంత సాహితీ ముద్దుబిడ్డ, రచయిత,కవి,అష్టావధాని, సాహిత్యానికి ఆయన చేసినసేవలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి పద్మశ్రీ అవార్డుతో గౌరవించడం మన జిల్లా వాసులు అందరిని గౌరవించినట్లే అని ఆయన మృతి భౌతికంగాలేదుగాని తనరచనలు, సాహిత్యం ద్వారా సజీవంగా ఉంటాడని చల్లా కిషోర్ చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులుచల్లా రాజశేఖర్‌చౌదరి, ఆంగ్లఅధ్యాపకులు, మల్లికార్జున, మల్లికార్జున బాబు, అగ్రికల్చర్ విశ్రాంత జెడి కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శివశంకర్, బిఎస్ఎన్ఎల్ నారాయణ, వార్డెన్ నాగరాజు, విజయ్, స్ఫూర్తి నరసింహులు, నాగేష్, రోజ్లీ, వెటర్నరీ మల్లి, ఫిజికల్ డైరెక్టర్ కిరణ్‌చౌదరి, దిశ ప్రొటెక్షన్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి తదితరులు పాల్గొని 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్దాంజలి ప్రకటించారు. స్థానిక చల్లా కాంప్లెక్స్ సమావేశంలో పలువురు మాట్లాడారు.

## సిద్ధం సభ విజయవంతం చేయండి

హిందూపురం టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న నవీన్

అనంతపురంలో జరగనున్న సిద్ధం సభను పార్టీ శ్రేణులు, ప్రజలు విజయవంతం చేయాలని ఏపి ఆగ్రోస్ కార్పోరేషన్ ఛైర్మన్ నవీన్ పిలుపునిచ్చారు. శనివారం తన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. హిందూపురం నియోజకవర్గం నుండి కనీసం 10 వేల మంది హాజరు కావాలన్నారు. పార్టీ బస్సులను ఏర్పాటు చేసిందని మిగిలిన వసతులను ఆ పార్టీ ఇన్‌చార్జ్ దీపిక చూసుకుంటున్నారన్నారు. విలువుల లేని పొత్తుల కోసం రాజకీయాలు జరుగుతున్నాయని విమర్శించారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు, లోకేష్‌ను దారుణంగా విమర్శించిన పవన్‌కళ్యాణ్ ఇప్పుడు వారితోనే పొత్తు పెట్టుకోవడం విలువల పతనానికి ఉదాహరణ అన్నారు. జగన్‌ను ఢీ కొట్టేందుకు టిడిపి, జనసేన, బిజెపి ఏకమైనా మరలా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నరసింహారెడ్డి, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి యువజన జిల్లా కార్యదర్శిగా వెంకటరెడ్డి

చిలమత్తూరు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



వైసిపి జిల్లా యువజన కార్యదర్శి వెంకటరెడ్డి

సత్యసాయి జిల్లా వైసిపి జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. శనివారం విడుదల చేసిన కమిటీ ఎన్నికల్లో కార్యదర్శుల జాబితాలో వెంకటరెడ్డిని అధిష్టానం ఎంపిక చేసింది. తొలుత మండల యువజన అధ్యక్షునిగా వున్న వెంకటరెడ్డిని యువజన విభాగం జిల్లా కమిటీలో స్థానం కల్పించడం పట్ల పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. తనపై నమ్మకం వుంచి అధిష్టానం ఎంపికపై వెంకటరెడ్డి సంతృప్తి వ్యక్తం చేస్తూ పార్టీ పటిష్టత, విజయంలో తన వంతు కృషి చేస్తానని అధిష్టానానికి, సిఎం జగన్‌కు, జిల్లా వైసిపి నాయకులకు వెంకటరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రంలో వైఎస్సార్‌సీ, టిడిపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీనే

**మొదటిపేజీ తరువాయి...** విధాన ప్రకటన చేయబోతున్నామ న్నారు. ఈ సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ముఖ్య అతిథిగా రానున్నారని కాంగ్రెస్ పార్టీ తరుపున కార్యకర్తలకు దిశ, దశను నిర్దేశించనున్నారన్నారు. 26న జరిగే సభను విజయవంతం చేసేందుకు అనంతపురంకు చెందిన కాంగ్రెస్ పెద్దలు మాజీ మంత్రిలు రఘువీరారెడ్డి, శైలజానాథ్ తదితర నేతలు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతపురం సభ తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తరుపున నాలుగు సభలను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామన్నారు. ఒక సభకు తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి మరొక సభకు కర్నాటక సిఎం సిద్ధరామయ్యను ఆహ్వానిస్తామన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించి సభలు పెట్టాలని నిర్ణయించామన్నారు. కర్నాటకలో బిజెపి ప్రభుత్వాన్ని ఓడించేందుకు చాలా సివిల్ సొసైటీలు పనిచేశాయన్నారు. ఇక్కడ కూడా మెరుపు ఆంధ్రప్రదేశ్, భారత్ బచావో, తదితర పేర్లతో సివిల్ సొసైటీలు పనిచేస్తున్నాయన్నారు. ఏపిలో వామపక్ష పార్టీలు ఇతర ప్రజాసంఘాలు, పలు సంస్థలతో కలసి కాంగ్రెస్ తరుపున ఎన్నికల బరిలో దిగనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాని మోదికి మోకరిల్లాడని ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు కూడా మోదికి బయపడుతున్నాడని జంగా గౌతమ్ వెల్లడించారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా విషయంలో ఇతర సమస్యల సాధన విషయంలో పోరాడలేక వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు బిజెపికి లొంగిపోయాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో సుదీర్ఘమైన చరిత్ర ఉందన్నారు. పట్టణాలు, గ్రామాల్లో ఎందరో అభిమానులు ఉన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒరిజనల్‌గా కాంగ్రెస్ స్టేట్ రాష్ట్ర విభజన నేపథ్యంలో కొన్ని భావోద్రేకాల వల్ల కాంగ్రెస్ దెబ్బతినిందన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌ను వీడి ఎందరో నాయకులు, కార్యకర్తలు వైసిపి వైపు ఇతర పార్టీల వైపు వెళ్లారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ బలపడితే ఇతర పార్టీలోకి వెళ్లినవారంతా మళ్లీ కాంగ్రెస్ గూటికి వస్తారు. నకిలీ కాంగ్రెస్ నుంచి ఒరిజినల్ కాంగ్రెస్‌లోకి వస్తారు. సిఎం జగన్ బిజెపి ఐడియాలజీకి లొంగిపోవడం వల్ల కాంగ్రెస్ ఐడియాలజీ ఉన్న అభిమానులందరరూ మళ్లీ కాంగ్రెస్‌లోకి వస్తారని తద్వారా కాంగ్రెస్ బలపడుతుందని ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కూడా చేజిక్కించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు ఫిబ్రవరి నెలాఖరు వరకూ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆ విధంగా వచ్చిన ధరఖాస్తులను రాష్ట్ర కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీ సమీక్షించి ఒక్కో స్థానానికి మూడు పేర్లను కాంగ్రెస్ అధిష్టాన వర్గానికి పంపుతుందన్నారు. తరువాత కాంగ్రెస్ అధిష్టాన వర్గం తగు రీతిలో చర్చించి రాష్ట్ర స్థాయి నాయకుల ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుని చివరకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటిస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ జెంగా గౌతమ్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏ హామీలు ఇచ్చి వైసిపి అధికారంలోకి వచ్చిందో ఆ పనులు చేయలేదని ప్రత్యేక హోదా గాలికి వదిలిందని కడప ఉక్కు గురించి పట్టించుకోలేదని, ఎన్నో హామీలు హామీలుగానే ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని రూ 7.80 లక్షల కోట్ల అప్పుల్లోకి వైసిపి ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కూడా హక్కులు సాధించే విషయంలో ఫెయిల్ అయిందని ఆయన ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం హయాంలో కూడా ప్రత్యేక హోదా సాధించలేక పోయిందన్నారు. గత 10 సంవత్సరాల్లో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఘోరంగా ఫెయిల్ అయ్యాయని ప్రత్యేక హోదా విషయంలో కాని పునర్విభజన చట్టంలోని అంశాలను సాధించే విషయంలో గాని, రాజధాని, పోర్టులు, రైల్వే జోన్, కేంద్ర విశ్వవిద్యాలయాల విషయంలో కేంద్రం నుంచి సాధించుకోలేక పోయారన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఇక్కడ ఓటు బ్యాంకు లేనందున రాష్ట్రానికి బిజెపి ఎంతో ద్రోహం చేసిందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 25 ఎంపీ స్థానులు ఇస్తే కేంద్రం మెడలు వంచుతామన్న జగన్‌మోహన్‌రెడ్డి కూడా అధికారంలోకి వచ్చిన తరువాత పట్టించుకోలేదన్నారు. తిరుపతిలో జరిగిన ఎన్నికల సభలో పదేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామని ప్రధాని మోది రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చి ఆ తరువాత చేతులు ఎత్తివేశాడని ఆయన ధ్వజమెత్తారు. పీసిసి అధ్యక్షులుగా ఎన్ రఘువీరారెడ్డి ఉన్నప్పుడు ఐదు ఏళ్ళ పాటు ఎన్నో పోరాటు చేసినా ఢిల్లీలో కూడా ఆందోళనలు చేసినా కేంద్రం స్పందించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సంక్షోభంలో కూరుకుపోతున్న ఆంధ్రప్రదేశ్‌ను కాపాడి మంచి పరిపాలన ఇవ్వాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీనే శరణ్యం అని అయన అభిప్రాయ పడ్డాడు. ఈ ఎన్నికల్లో వైసిపి, టిడిపి కూటమిలను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రత్యేక హోదా సాధించుకోవచ్చునని పునర్విభజన చట్టంలోని అంశాలను అమలు చేయవచ్చునని జెంగా గౌతమ్ అభిప్రాయపడ్డాడు. గత ఏడాది ఫిబ్రవరిలో రాయపూర్‌లో జరిగిన ప్లీనరీలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని కాంగ్రెస్ ఎకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అత్యున్నత కమిటి సిడబ్ల్యుసిలో ప్రత్యేక హోదా అమలుకు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్ర చేసినప్పుడు మన రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు పర్యటించాడని అప్పుడు కూడా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు ఏమిచేయాలని చట్టం చేశామో వాటికి కట్టుబడి ఉన్నామని కూడా స్పష్టం చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం జనసేనలు బిజెపితో రహస్య స్నేహం చేస్తున్నందున రాష్ట్ర అభివృద్ధి కుటుంపడిందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివద్ధి బాటలో పయనించాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందని ఈ దిశలో ఒటర్లు ముందుకు రావాలని ఆయన పిలుపు నిచ్చారు.

## వైసిపి కార్యకర్తలకు ఆదరణ కరువు...

**మొదటిపేజీ తరువాయి...** నేరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని స్వయంగా కలిసి తమ అభిమానాన్ని చాటుకోవాలనుకున్నా, తమ ముఖ్యమైన సమస్యలు చెప్పాలనుకున్నా ప్రజా దరా బ్ర్ లాంటింది లేదని అభిప్రాయం కార్యకర్తల్లో ఉంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదివారం రాప్తాడులో నిర్వహించే సిద్ధం సభకు వస్తున్న నేపథ్యంలో పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తల గురించి ఆలోచన చేయాలని మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వైసిపి కార్యకర్తలకు ఏం చేస్తారో అన్నది భరోసా ఇచ్చే విధంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.

నియోజకవర్గ సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పుతో వ్యతిరేకత తగ్గింది - ఉమ్మడి అనంతపురం జిల్లాలో పలు స్థానాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలను, ఎంపీలను మార్చి కొత్తగా సమన్వయకర్తలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించారు. సిట్టింగ్‌లను మార్చి వేసి కొత్తగా సమన్వయకర్తలను నియమించడం ద్వారా ఆయా సిట్టింగ్‌లపై ఉన్న వ్యతిరేకత ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత తగ్గిపోతూ వస్తోంది. కొత్త సమన్వయకర్తల నియామకం ద్వారా పలు స్థానాల్లో వైసిపి పరిస్థితి మెరుగవుతోందని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. టిడిపి ఖాతాల్లోకి వెళ్లే స్థానాలు కూడా ఇప్పుడు పోటాపోటీగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. కళ్యాణదుర్గం, రాయదుర్గం, పెనుగొండ, శింగనమల, కదిరి, మడకశిర శాసనసభ స్థానాలకు అనంతపురం, హిందూపురం లోకసభస్థానాలకు కొత్తగా వైసిపి సమన్వయకర్తలను నియమించారు. ఆ సమన్వయకర్తలకే వచ్చే ఎన్నికల్లో బరిలో దిగేందుకు టికెట్‌లను వైసిపి అధిష్టాన వర్గం ఇవ్వనుంది. ఈ పరిస్థితుల్లో కొత్త సమన్వయకర్తల నియామకం ద్వారా ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు అసంతృప్తితో ఉన్నారు. కదిరి ఎమ్మెల్యే డాక్టర్ సిద్ధారెడ్డి, పార్టీలో మౌనంగా ఉండగా రాయదుర్గం సిట్టింగ్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పక్కచూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విధంగా శింగనమల, పుట్టపర్తి లాంటి శాసనసభ స్థానాల్లో అసంతృప్తులు కూడా ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా అసంతృప్తిగా ఉన్న సిట్టింగ్ ఎమ్మెల్యేల తోనూ, ద్వితీయ శ్రేణి వైసిపి నాయకులతోనూ చర్చించి అసంతృప్తిని చల్లార్చాల్సిసిన అవసరం ఉంది. టికెట్‌లు ఆశించినా ఇవ్వలేక పోయిన వారికి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక తగిన గుర్తింపు ఉంటుందని హామీలను పార్టీ అధిష్టాన వర్గం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. శాసనసభ నియోజకవర్గాల్లో క్రియాశీలక కార్యకర్తలను, నాయకులను ప్రోత్సహించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ ఎన్నికల సమయంలోనైనా వారిని కలుసుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని కనీసం తమ నాయకున్ని కూడా కలవలేని పరిస్థితి ఉంటే ఎలాగని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో వైసిపి అధిష్టాన వర్గం తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి కార్యకర్తలు భావిస్తున్నారు.

## సిద్దం సభను విజయవంతం చేయండి

### - వైసీపీ సమన్వయ కర్త మగ్బుల్ అహ్మాద్

కదిరి, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మగ్బుల్ అహ్మాద్

ఉమ్మడి అనంతపుర జిల్లా రాప్తాడులో వైఎస్ఆర్‌సిపి నిర్వహిస్తున్న నేడు (ఆదివారం) సిద్దం రాయలసీమ సభను ప్రతి ఒక్క కార్యకర్త పాల్గొని విజయవంతం చేయానలి కదిరి నియోజకవర్గ వైసీపీ సమన వ్యయకర్త ఎంఎస్ మగ్బుల్ అహ్మాద , మున్సిపల్ ఛైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్ పిలుపునిచ్చారు. శనివారం మగ్బుల్ అహ్మాద్ నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయ కర్త మగ్బుల్ అహ్మాద్ మాట్లాడుతూ.. పేదలకు, పెత్తందారులకు జరుగుతున్న యుద్దంలో పేదల పక్షాన నిలబడి ప్రతిపక్షాల కుట్రలను ఎదురొడ్డి పోరాడేందుకు వైసీపీ శ్రేణులు సిద్దం కావాలని ఎన్నికల సమరానికి రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమావేశాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. అందులో భాగంగానే మ ఒదటిగా ఉత్తరాంధ్ర భూమిలిలో రెండోది ఉభయ గోదావరి జిల్లాలోని దెందులూరులో మూడవ సభ రాయలసీమలోని అనంతపురం జిల్లా రాప్తాడు వద్ద నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాయలసీమ సమరానికి సిద్దం సమావేశాన్ని సుమారు 10 లక్షల మందితో అత్యద్భుతంగా అన్ని ఏర్పాట్లు జరిగాయన్నారు. ప్రత్యర్థుల వెన్నులో వణుకు పుటి ్టంచేలా కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ధర్మానికి, అధర్మానికి యుద్దం జరగనుందన్నారు. ప్రతి పక్ష పార్టీలన్నీ ఏకమైనా వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆయన స్పష్టం చేశారు. సిద్దం సభకు నియోజకవర్గ వ్యాప్తంగా 2020 బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యకర్త ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా చేరుకోవాలన్నారు. సభకు వచ్చే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించడంతోపాటు వాహనాలకు కల్పించిన పారి ్కంగ్ స్థలంలోనే వాహనాలను నిలపాలని, ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో మెలగాలని పోలీసులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరికీ భోజన ఏర్పాట్లు చేశామన్నారు. సిద్దం సభలో పార్టీ మేనిఫెస్టో కూడా విడుదల చేస్తారని, ఆ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు. సమావేశంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాన్ని వెంటనే ప్రకటించాలి

కదిరిటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఏపి ఎన్‌జిఓ పిలుపు మేరకు శనివారం స్థానిక ఆర్టిసి డిపోలో ఎన్ఎంయు అసోషియేషన్ నాయకులు కదిరి ఏపి జేఏసి ఆధ్వర్యంలోపట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దారుకు అందజేశారు. ఎన్ఎంయు రాష్ట్ర అధ్యక్షులు మూగ హరిమోహన్ మాట్లాడుతూ.. కరువు భత్యంతో వేతన సవరణ చేయడం వల్ల ఆర్టిసి ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, ప్రస్తుతం మూడు కరువు భత్యాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఆర్టిసిలో ఉన్నప్పుడు సంస్థరు ఏనాడూ కరువు భత్యాన్ని పెండింగ్‌లో పెట్టలేదన్నారు. తమకు ప్రభుత్వం కన్నా ఆర్టిసిలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు అయ్యాయన్నారు. జేఏసి ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి మ ఆట్లాడుతూ.. ఈ నెల 20న ఛలో పుట్టపర్తి, 27న ఛలో విజయవాడ కార్యక్రమం ఉందని ఉద్యోగులందరూ కలిసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయు నాయకులు బైరిశెట్టి, అజీజ్, నరసింహులు, లక్ష్మిదేవమ్మ, అనితమ ్మ, ఉమాదేవి, అశ్వర్థమయ, ఎన్‌వి.రమణ, లక్ష్మినారాయణ, ఆంజినేయులు, ఆదినారాయణలు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న జేఏసి నాయకులు

## పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు

**- అనంత సంకల్పం పర్యవేక్షణకు డీవైఈవోలతో కమిటీలు ఏర్పాటు చేస్తాం**
**- ప్రస్తుత సిలబస్‌తో ఫెయిన్ అయిన విద్యార్థులకు ఆఖరి పరీక్ష**
**- ఫీజు కట్టిన ప్రతి విద్యార్థి పరీక్ష రాసేలా చర్యలు తీసుకోవాలి**
**- హెచ్‌ఎంలు,టీచర్లకు డీఈవో బి.వరలక్ష్మి ఆదేశం**

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



డీఈవో బి.వరలక్ష్మి

వచ్చే నెల మార్చి 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి పేర్కొన్నారు. శనివారం డీఈవో మధ్యాహ్నం పరీక్షల ఏర్పాట్లుపైన, అనంత సంకల్పం అమలుపై ఏసి, డిసిఈబి సెక్రెటరీతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో 40,067 మంది పదో తరగతి విద్యార్థులున్నారని, ఇందులో దాదాపు 11 వేల మంది ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు అంతా పాస్ అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అనంత సంకల్పం పేరుతో ఉదయం, సాయంత్రం పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. అనంత సంకల్పం షెడ్యూల్ ప్రకారంగా అమలు చేస్తున్నారా? లేదా? అని పర్యవేక్షణ చేయడానికి డిప్యూటీ డీఈవోలతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మార్చి 18 నుంచి 142 సెంటర్లలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతాయని, ఈ పరీక్ష ప్రస్తుత సిలబస్‌తో జరగుతుందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సిలబస్ మారుతుందని, ఈ విషయాన్ని ఫెయిల్ అయిన విద్యార్థులు గమనించాలన్నారు. ఈ విషయాన్ని హెచ్‌ఎంలు, టీచర్లు కూడా గమనించి ఫెయిల్ అయిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు తెలియజేయాలని డీఈవో ఆదేశించారు. పదో తరగతి పరీక్షలకు ఫీజు కట్టిన ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరు అయ్యేలా హెచ్‌ఎంలు, టీచర్లు, వారి తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ చర్యలు తీసుకోవాలని డీఈవో కోరారు.

## 100 పుస్తకాలను గ్రంథాలయానికి వితరణ



పుస్తకాలను గ్రంథాలయానికి అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో డాక్టర్ రమేస్ నారాయణ ఆర్‌టిడి ప్రిన్సిపాల్, సాహితీ వేత్త, వక్త, సంఘ సంస్కర్త రచించిన జూపల్లి జీవన రేఖలు, డాక్టర్ ఉమర్ అలీషా దివ్య భావలహరి అను పుస్తకాలను గ్రంథాలయ సంస్థ ద్యక్షులు ఎల్.ఎం.ఉమామోహన్‌రెడ్డికి కార్యదర ఇశ పి.రమకి 100 పుస్తకాలను అందజేశారు. అధ్యక్షులు వారు రమేష్‌నారాయణ, రచించిన ప్రతిపుస్తకం గ్రంథాలయాలకు ఉచితంగా ఇస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చైర్మన్‌ల ఫోరం అధ్యక్షులుగా జగన్న జరుపుతున్న సిద్ధం కార్యక్రమంలో అందరూ పాల్గనాలన్నారు.

## డిఈఓ వరలక్ష్మిని కలిసిన ఏపి వైసీపీ టీఎఫ్ నాయకులు



డిఇఓకు పుష్పగుచ్చం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఇటీవల అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిగా భాధ్యతలు చేపట్టిన వరలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఫ్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి, ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర జిల్లా నాయకులు సురేష్‌కుమార్, అల్తాఫ్ హుస్సేన్, ఆదినారాయణస్వామి, వీరాంజినేయులు, త్యాగరాజు, నాగరాజు తదితరులు కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. డిఇఓ సానుకూలంగా స్పందించారు.

## విరాళాల కోసం ఇంటింటికీ సీపీఎం



స్టిక్కర్లను విడుదల చేస్తున్న రాంభూపాల్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

సిపిఎం చేపట్టే ఉద్యమాలకు ఈ నెల 19 నుంచి 22 వరకు నగరంలో ఇంటింటికీ తిరిగి విరాళాలు వసలు చేస్తున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ తెలిపారు. ఈ కార్యక్రామనికి సంబంధించిన పోస్టర్, స్టిక్కర్లను స్థానిక గణేనాయక్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయమంటే వ్యాపారంగా మారిందన్నారు. నోట్ల కట్టలతో ఓట్లు కొనడమే ప్రజాస్వామ్యంగా మారింది. ఎన్నికల బాండ్ల పేరుతో వేల కోట్ల రపాయలు నల్లడబ్బు అధికార పార్టీల ఖాతాల్లోకి వెల్లాయన్నారు. ఈ విధానం రాజ్యాంగ విరుద్దమని సుప్రీం కోర్టు రద్దు చేయాల్సి వచి ందంటే పరిస్థితిఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, వి.సావిత్రి, ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్ర, నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీ కొండమీదరాయుడు బ్రహ్మోత్సవాలు

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వెలసిన శ్రీ కొండమీద వేంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాలు మాఘశుద్ద అష్టమి నుండి మొదలై 26 మాఘ బహుళ విదియ వరకు నిర్వహించబడును.శనివారం శ్రీ కొండమీదరాయుడు ఉత్సవమూర్తులను దేవరకొండ పైకి తీసుకపోయి నేడు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయింత్రం గ్రామంలోకి తీసుకొచ్చి శ్రీవారికి పుష్పపల్లకిసేవ నిర్వహించి గ్రామంలో పురవీదులగుండా ఊరేగిస్తారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచు పార్వతి,ఎంపీపీ సునీత,నారాయణస్వామి, గ్రామస్తులు సాకే నారాయణస్వామి(ఎస్స్)మాజి సర్పంచు లక్ష్మినారాయణ, పురుషోత్తం, కాలవ నారాయణస్వామి,కేశన్న,ఆలయ కమిటీ సభ్యలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడలకు నిధులు విడుదల పట్ల హర్షం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

2023-24 విద్యా సంవత్సరానికిగాను ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు జరిగిన తొమ్మిది క్రీడాంశాలకు సంబంధించిన ఖర్చులు దాదాపు ఆరు కోట్ల రూపాయలు ఎస్‌జిఎఫ్‌కు విడుదల చేయడం పట్ల వ్యాయామోపాధ్యాయులు, క్రీడాకారులు చాలా హర్షం వ్యక్తం చేశారు. గతంలో కేవలం క్రీడల నిర్వహణకు అయిన ఖర్చులు మాత్రమే ఇచ్చేవారు. ఇప్పుడు ఎన్నడూ లేని విధంగా మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోటీకలు హాజరైన క్రఈకడాకారులకు రవాణా భత్యం చెల్లించడం ముదావహనం అని కె.శ్రీనివాసులు, యన్.కేశవమర్తిలు పేర్కొన్నారు.

## శాస్త్రీయ భారతదేశాన్ని నిర్మించుకుందాం

- రిజిస్ట్రార్ ఎం.వి.లక్ష్మయ్య





కార్యక్రమంలో ప్రసంగిస్తున్న వక్తలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

మూఢ నమ్మకాలు లేని, శాస్త్రీయ దృక్పథం కలిగిన భారతదేశాన్ని నిర్మించుకుందామని ఎస్కేయూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎంవి.లక్ష్మయ్య అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్ర కార్యక్రమం శనివారం కెఎస్ఎన్ ప్రభుత్వ మహిళా కళాశాలలో జన విజ్ఞాన వేదిక అధ్యక్షురాలు



కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

డాక్టర్ పి.ప్రసూన అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి రిజిస్ట్రార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలలో శాస్త్రీయ ఆలోచనలు ప్రోత్సహించేందుకు జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృసి అభినందనీయమని అన్నారు. ఇలాంటి ఇతర దేశాలలో లేవని ఎందుకంటే అక్కడ మఢ నమ్మకాలు లేవన్నారు. భారతదేశంలో మాత్రం మూఢనమ్మకాలు ఉన్నాయన్నారు. కాబట్టి ప్రజలను చైతన్య పర్చడానికి జనవిజ్ఞాన వేదిక చేస్తున్న కృషి అవసరమని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.గేయానంద్, మాజీ ఎమ్మెల్సీ జెవివి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్రస్థాయి సైన్స్ కళాయాత్ర కన్వీనర్ త్రిమూర్తులు, మురళీధర్, విశ్రాంత అధ్యాపకులు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, జెవివి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, లక్ష్మినారాయణ, అధ్యక్ష కార్యదర్శులు రామిరెడ్డి, వీరరాజు నాయకులు గాంగే నాయక్, లక్ష్మినారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.

## సర్పంచ్ సొంత నిధులతో నీటి ట్యాంక్ నిర్మాణం కోసం స్థలం కొనుగోలు



స్థల యజమానికి డబ్బులు అందుజేస్తున్న సర్పంచ్ ఆరోగ్యంరెడ్డి,గ్రామప్రజలు

ఆత్మకూరు ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నా,ఇతర అభివృద్ధి పనులు జరగాలన్నా నిధులు ముఖ్యం.గ్రామ స్థాయిలో అవి మంజూరవడంలో ఆలస్యం కావోచ్చు.అలాంటప్పుడు ఆ పనులు అర్థాంతరంగా ఆగిపోతాయి.కాని ఆత్మకూరు మండలం పి.యాలేరు గ్రామంలో మాత్రం ఇలాంటి పరిస్థితి ఉండదు.కారణం ఈ ఊరి సర్పంచ్ తన సొంత నిధులు వెచ్చించి పనులు జరిగేలా చూస్తున్నారు. ప్రభుత్వాలు కేటాయించిన నిధులతో సర్పంచులు గ్రామంలో అభివృద్ధి పనులు చేయటం సహజం.పి.యాలేరు గ్రామంలో పి.ఆరోగ్యంరెడ్డి ప్రభుత్వం నుంచి వచ్చే నగదు కోసం చూడకుండా గ్రామస్థుల అవసరాలను గుర్తించి సొంత నిధులతో పనులు చేయిస్తున్నారు.ఏకంగా లక్షల వెచ్చించి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.పి.యాలేరు సచివాలమ పరిధిలోని వై.కొత్తపల్లి గ్రామంలో మంచినీరు ట్యాంక్ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం లేక పోవడంతో తాగునీరు సమస్య ఎక్కువగా ఉన్నడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల రాప్తాడు నియోజవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రతి గ్రామానికి తాగునీరు అందించుటకు పైపులైన్ నిర్మాణం చేపట్టుతున్నారు.అందులో భాగంగా వై.కొత్తపల్లి గ్రామానికి తాగునీరు పైపులైన్ వస్తుంది.కాని మంచినీరు ట్యాంక్ నిర్మాణానికి గ్రామంలో తగిన స్థలం లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు గ్రామ సర్పంచ్ పి.ఆరోగ్యంరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ట్యాంక్ నిర్మాణం కోసం గ్రామంలో అనుకూలమైన స్థలంను గుర్తించి ఆ స్థలం గ్రామస్తుడైన కొండన్నదని గ్రహించి కొండన్నను సంప్రందించి అతని చెందిన 3 సెంట్లు స్థలంను లక్ష 50 వేలుకు రూపాయాలకు సర్పంచ్ తన సొంత నిధులను వెచ్చించి కొనుగోలు చేసి గ్రామప్రజలకు అందుజేయడంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ సర్పంచ్ ఆశోక్,వార్డు మెంబర్లు అంతోనిరెడ్డి, వెంకటేశ్వరమ్మ, వైసీపీనాయకులు పి.బాలస్వామిరెడ్డి, రామాంజినేయులు, వై,ఆంతోనిరెడ్డి, సర్థానప్ప,మంగళిశ్రీనివాసులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నేతలు ముందస్తు అరెస్టు



రైతు సంఘం నేతలను అరెస్టు చేసిన దృశ్యం

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

నేడు జిల్లాకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన సందర్భంగా మండల కేంద్రంలోని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.చిన్నప్ప యాదవ్ నియోజకవర్గం అధ్యక్షులు మధుయాదవ్, చేనేత సంఘం మధులను శనివారం ముందస్తుగా పోలీసులు నోటీసులు అందించి అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రైతు సమస్యలను ప్రశ్నిస్తామని, తమను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని ఖండించారు.

## సిద్ధం సభను విజయవంతం చేద్దాం

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

నేడు జరగనున్న సిద్ధం సభను విజయవంతం చేద్దామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డితో కలిసి రాప్తాడులో సిద్దం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహిస్తున్నట్లు గత రెండు సభలు చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. మన రాయలసీమ గడ్డపై జరుగుతున్న ఈ సిద్దం సభతో చరిత్రను తిరగరాద్దామని తెలిపారు. కావున మీతోపాటు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అభిమానించే ప్రతి నాయకుడు, కార్యకర్త ఈ సభకు హాజరై విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు.

## జలకమిటీ ఏర్పాటుతో పంచాయితీ వ్యవస్థ నిర్వీర్యం

శింగనమల, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

గ్రామ పంచాయితీలకు జలకమిటీలను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నియమించడం వల్ల పంచాయితీ రాజ్ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని పంచాయితీ రాజ్ రాష్ట్ర కార్యవర్గం మాజీ కార్యవర్గ సభ్యులు సి.వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుద లచేస్తూ పంచాయితీ మౌలిక సదుపాయాలు కల్పించాలంటే ప్రజా ప్రతినిధులు అవసరమని నేడు



సి.వెంకటేష్

ఏర్పాటు చేస్తున్న జల కమిటీలో 9 మంది మహిళా సంఘాల సభ్యులు, స్థానిక సెక్రెటరీ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారితో కలిసి కమిటీ వేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కమిటీ సభ్యులు ఐక్యత లేకపోతే గ్రామంలో సదుపాయాలు ఆగిపోతాయని, స్థానిక సంస్థల నుంచి ఎన్నికైన సర్పంచు, ఎంపిటిసి, వార్డు మెంబర్లను కూడా కమిటీలో అవకాశం కల్పించాలన్నారు. మంచి నిర్ణయం తీసుకుని గ్రామ పంచాయితీ వ్యవస్థను కాపడాలని ఆయన తెలిపారు.

## నూతన డీఈవోకు శుభాకాంక్షలు వెల్లువ



డీఈవోకు పుష్పగుచ్చంలు అందజేస్తున్న పిఆర్‌టియు నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

అనంతపురం డీఈవోగా బి.వరలక్ష్మి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం పిఆర్‌టియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూతన డీఈవోను కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలు ఉపాధ్యాయుల సమస్యలను డీఈవో దృష్టికి తీసుకెళ్ళడంతో ఆమె సానకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, శివారెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.పురుషోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.తిమ్మారెడ్డి, జిల్లా నాయకులు రామమూర్తి, ఎల్లప్ప, వైసి ప్రసాద్‌రెడ్డి, రమణారెడ్డి, వేమారెడ్డి, శివ శంకర్‌రెడ్డి, జయప్రకాష్, లక్ష్మీనారాయణ, శ్రీధర్, రామ్మెహన్‌రెడ్డి, లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ రాజేందర్, సచార్ కమిషన్ సిఫార్సులను అమలు పరచాలి

**- జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించి, దారిద్ర్య రేఖ కంటే దిగువన ఉన్న మైనార్టీలను కాపాడాలి**
**- దేశ, రాష్ట్ర ఎన్నికల్లో ఈవిఎం హటావో దేశ్ బచావో..**



నిరసన వ్యక్తం చేస్తున్న ముస్లిం మైనార్టీ వర్గాల ప్రజలు

అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని ముస్లిం ఉలమాలు, యువకులు అందరూ కలిసి శనివారం రోజున టవర్‌క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ముఫ్తి సల్మాన్ అజ్హరిని వెంటనే కష్టడి నుంచి విడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. గోపాల మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ మ ఉస్లింలను టార్గెట్ చేసి ఎ న్నోసార్లు దుర్భాషలాడారు. వారిని ఎందుకు మరి విడిచిపెట్టారు అని ప్రశ్నించారు. ముఫ్తి సల్మాన్ అజహరికి కోర్టు బేయిల్ మంజూరు చేసినా ఇంకా పోలీసు కష్టడీ ఎందుకు ఉందచారు..? వెంటనే వారిని విడుదల చేయాలని అందరూ కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మన దేశంలో జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాలు, మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విభజించు పాలించు అనే ధోరణితో ఈ కేంద్ర ప్రభుత్వం, బిజెపి అవలంభిస్తున్న విధానాన్ని తప్పుబట్టారన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ గౌస్‌పీరా, హఫీజ్ గులాం రసూల్, హాజీ జాఫర్, ముఫ్తి మొహ్మద్ రజా, హాఫీజ్, నూరుల్ హక్, మౌలానా కుషాల్, డాక్టర్ గేయానంద్, సిపిఐ జాఫర్ తదితర ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నేతలు



బాధిత కుటుంబాన్ని పరామిర్శస్తున్న టిడిపి నేతలు

అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో ఉమానగర్‌లో తెలుగుదేశం పార్టీ మైనార్టీరాష్ట్ర జిల్లా కార్యవర్గ సౌకత్, తండ్రి నజీర్ అహ్మద్ అనారోగ్యంతో ఉన్నందున విషయం తెలుసుకుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కెఎం జకివుల్లా వారింటికి వెళ్లి వారి ఆరోగ్య విషయాలు తెలుసుకుని ధైర్యంగా ఉండండి మీకు అండగా మేము ఉంటామని తెలియజేశారు. ఆయన వెంట మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీమోహన్, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్‌కుమార్, లక్ష్మినాయనమ్మ, పరమేషు, కేశవ రాయల్, షేక్షావలి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## నీ ఓటు నీ భవిష్యత్తు పై అవగాహన కార్యక్రమం

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలో శనివారం నీ ఓటు నీ భవిష్యత్తు కార్యక్రమం ఈ కార్యక్రమానికి సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కు నోడల్ అదికారి జిల్లా పరిషత్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవాలని మీ యొక్క బూత్ లెవల్ ఆఫీసర్ వద్ద సరిచేసుకోవాలని ప్రలోబాలకు మద్యం బహుమతులకు లొంగకుండ మీకు నచ్చిన వ్యక్తిని ఓటుద్వారా ఎన్నుకొని చట్టసభలకు పంపాలని తద్వారా బావితరాలకు మంచి సందేశం పంపాలని తెలిపారు.బూత్‌స్తాయి అదికారులు ఓటరుల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలనీ చనిపోయిన వ్యక్తులను తొలగించాలని ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శోభ,మండల వ్యవసాయశాఖ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,ఎంపిటీసీ శివారెడ్డి,విఆర్ఓ జవహర్‌భాషా, పంచాయితీ సెక్రటరీ భాషా,తదితిరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఫార్మసీ కళాశాలలో స్వాగతోత్సవం




సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి

రుద్రంపేటలోని బాలాజీ ఫార్మసీ కళాశాలలో శనివారం ఫార్మ్‌డి విద్యార్థుల స్వాగతోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల ఛైర్మన్ డాక్టరు పల్లె కిషోర్ హాజరై మాట్లాడుతూ ఫార్మ్ డి విద్యార్థుల వల్ల భారతదేశంలో వైద్య విధానంలో పలునూతన అంశాలు అమలు అవుతున్నాయని అన్నారు. వాటి వల్ల ప్రజలకు మందులు వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఇబ్బందుల గురించి తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. తద్వారా మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అరికట్టవచ్చునని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వి.శ్రీధర్ మాట్లాడుతూ ఫార్మ్ డి విద్యార్థులు కళాశాలనే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో శిక్షణ పొందుతారని అన్నారు. రోగులకు మందుల గురించి అవగాహన కల్పిస్తారని అన్నారు. కళాశాల కోశాధికారి సింధూర మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు భవిష్యత్తులో క్లినికల్ ఫార్మసిస్టుగా బాధ్యతలు నిర్వర్తించవచ్చని అన్నారు. సమాజ శ్రేయస్సుకు పాడుపడవచ్చని అన్నారు. విద్యార్థులు చదువులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాని ప్రతినిధి శ్రీకాంత్, ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానం

- ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త



డీసీవో మురళీకృష్ణ

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏపి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో (ఏపిఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్) 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ద్వారా ఐదవ తరగతి, ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మాధ్యమం)లో ప్రవేశాలకు బాలురు, బాలికల నుండి జనవరి 25వ తేదీ నుండి ఈ నెల 23వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీసీవో మురళీ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష మార్చి 10వ తేదీ ఐదవ తరగతికి ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఇంటర్మీడియట్‌కు మధ్యాహ్నం 2 గంటల నుండి 4:30 వరకు జరుగుతుందన్నారు. కావున ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు గడువు లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని డీసీవో కోరారు.

## సిద్ధం సభ కోసం దారి మళ్లింపు దారుణం

-జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

రాప్తాడులో జరిగే సిద్ధం సభ కోసం జాతీయ రహదారిని మళ్లించి దాదాపు కిలోమీటర్ల పరిధిలో ఆంక్షలు విధించడం దారుణమని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజాదరణ కరువై పక్కన వున్న కర్నూల్, కడప, చిత్తూరు జిల్లాల నుండి జన సమీకరణ చేస్తున్నారన్నారు. ప్రజాధనాన్ని సభల పేరుతో అడ్డగోలుగా ఖర్చు పెడుతూ రాష్ట్ర ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. మీ స్వలాభం కోసం మరోసారి ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టేందుకు సిద్ధం సభల ద్వారా ఎన్నికలకు సమాయత్తమవుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఇష్టం వచ్చినట్లు సైకో లాగా రాష్ట్ర రహదారులతో పాటు జాతీయ రహదారులను కూడా దిగ్బంధం చేసి 10 కిలోమీటర్ల దూర ప్రయాణాన్ని వంద కిలోమీటర్లు తిరిగి వచ్చేలా రహదారి మళ్లింపుల ద్వారా వాహనదారులు సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. ఒక కిలోమీటర్ దూరం ప్రయాణించాలన్న హెలికాప్టర్ ఉపయోగించే జగన్‌రెడ్డికి రోడ్డుపై ప్రయాణించే సామాన్య ప్రజల కష్టాలు తెలుస్తాయా అని ఆయన వండిపడ్డారు. జగన్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇష్టం వచ్చినట్లు పరిపాలన సాగిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన ప్రజలు జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడానికి కూడా సంసిద్ధమై వున్నారని అంకె ఈశ్వరయ్య పేర్కొన్నారు.

## గ్రామానికి తీరిన దాహార్తి వాటర్ ట్యాంక్ ప్రారంభించిన సాంబశివారెడ్డి

బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

తాగునీటి అవస్థలకు ఫుల్‌స్టాప్ పెట్టేదిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయి.జలజీవన్ మిషన్ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందించి ప్రజల కష్టాలను తీరుస్తున్నట్లు ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని వడియంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకును సాంబశివారెడ్డి,నియోజకవర్గం సమన్వయకర్త వీరాంజనేయులు ప్రారంభించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ జలజీవన్ మిషన్ పథకం కింద రూ,50.91లక్షల నిధులతో వాటర్ ట్యాంకు,పైపులైన్ నిర్మాణంచేశారు.గ్రామంలోని అన్ని కుటుంబాలకు కొళాయి కనెక్షన్ ఇవ్వడం స్థానిక తాగునీటి వనరుల లభ్యత సమస్యలను అధిగమించడం ప్రస్తుతం ఉన్న తాగునీటి పంపిణీ వ్యవస్థ నుంచి మరింత మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వల ద్వారా చొరవతో గ్రామాల్లో తాగునీటి కష్టాలు లేకుండా ఇంటింటికి కొళాయి కనెక్షన్లు అందించండం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్,వైసీపీ నాయకులు అనంతు,బుల్లేరాజ,లచ్చి,తోపాటు పలువురు నాయకులు,అదికారులు తదితిరులు పాల్గొన్నారు.

## జూనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీలకు కదిరి లోటస్ జిమ్ యువకుడు ఎన్నిక



అభినందిస్తున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కదిరిటౌన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త

ఈ నెల 23 నుంచి 25 వరకు తమిళనాడు రాష్ట్రం చెన్నైలో 14వ మిస్టర్ ఇండియా జూనియర్ నేషనల్ బాడీ బిల్డింగ్ పోటీలకు షేక్ సాకిబ్ ఎంపికైనట్లు జాతీయ బాడీ బిల్డింగ్ కోచ్ సిహెచ్.రాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బాడీ బిల్డర్ సాకిబ్‌కు లోటస్ సిమ్ నిర్వాహకులు రమేష్‌కి కదిరి టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్, టిడిపి నాయకులు పాలవల పవన్‌కుమార్‌రెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులు రమేష్ మాట్లాడుతూ.. గత ఐదు నెలల నుంచి శిక్షణ ఇ వ్వడంతో సాకిబ్ శ్రమతో జాతీయ పోటీలకు ఎంపిక కావడం హర్షనీయమన్నారు. తమిళనాడులోని చెన్నైలో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరిగే పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిమ్ సభ్యులు శ్రీనాథ్‌రెడ్డి, అలీ, ట్రైనర్ లక్కి తదితరులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 17-02-2024 PM 10:55 Page 1



# బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రారంభం


కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

**విడపనకల్లు, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మండలంలోని గడేకల్లుగ్రామంలో శనివారం ఉరవకొండ నియోజకవర్గం టిడిపిఇన్‌చార్జ్, ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పర్యటించారు. ఈ సందర్భంగా బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీకార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఇందులోభాగంగా ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలోని మహిళలకు టిడిపి ప్రవేశపెట్టనున్న మినీ మేనిఫెస్టోలోని అంశాలపై అవగాహన కల్పించారు. తల్లికి వందనం ద్వారా ఇంటిలో చదువుతున్న ప్రతి ఒక్కరికి ఏటా 15 వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి ద్వారా ప్రతినెలా 1500 రూపాయలు, అన్నదాతలకు ఏటా 20 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ యువతకు యువగళం ద్వారా ఉద్యోగాల కల్పన, దీపం పథకం ద్వారా ఏటా మూడు ఉచితసిలిండర్లను అందచేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన మండల నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

# సీయం గారు..కాస్త కనికరించండి సర్..!

- సామూహిక బిందు సేద్యాన్ని ఉరవకొండ ప్రాంత రైతులు మర్చిపోవాల్సిందేనా?
- దాదాపు ఐదేళ్ళు కదలికలేని రూ.840 కోట్ల విలువైన బృహత్తర ప్రాజెక్టు
- ఆమిద్యాల ఉదిరిపికొండ గ్రామాల వద్ద మగ్గుతున్న రూ.60 కోట్ల పరికరాలు
- కలగానే ఉరవకొండ నియోజకవర్గంలో 50వేల ఎకరాలల్లో బిందు సేద్యం
- ప్రభుత్వ అనుమతి కోసం ఎదురుచూస్తున్న మెఘ ఇంజనీరింగ్ ఏజెన్సీ



ఉరవకొండ మండల ఆమిద్యాల గ్రామంవద్ద భద్రపర్చిన కోట్ల రూపాయలు విలువ చేసే బిందు సేద్య పరికరాల దృశ్యాలు (ఫైల్ ఫోటోలు)

**ఉరవకొండ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ఉరవకొండ నియోజకవర్గంలో 50వేల ఎకరాల్లో సామూహిక బిందు సేద్యం చేయడానికి నిర్ధేశించిన 840 కోట్ల రూపాయలు విలువగల బృహత్తర ప్రాజెక్టును రైతులు మర్చిపోయే పరిస్థితులు నెలకొన్నాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో కరువును పారద్రోలాలన్న ఉన్నతమైన లక్ష్యంతో రూపకల్పన జరిగిన ఈ ప్రాజెక్టు గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కార్యరూపం దాల్చింది. రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఖర్చుపెట్టి కేంద్ర ప్రభుత్వం ద్వారా రీయంబర్స్ చేసుకునే సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టు పరిస్థితి ఐదేళ్ళుగా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయింది. ఎన్నికలకు ముందైనా ఈ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం గుర్తు చేసుకొంటుందని ఉరవకొండ ప్రాంత రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నేడు జిల్లాలోని రాప్తాడువద్ద నిర్వహిస్తున్న ఎన్నికల శంకారావ సభ 'సిద్ధం'లో పాల్గొనడానికి వస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు పూర్తిచేసి నియోజకవర్గం సస్యశామలం కావడానికి చర్యలు తీసుకొంటారని ఆశిస్తున్నారు.

**వివరాల్లోకి వెళితే...** ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, విడపనకల్లు, బెలుగుప్ప, వజ్రకరూరు, కూడేరు మండలాల్లో ఎంపిక చేసిన 50వేల ఎకరాలకు బిందు సేద్యం పరికరాలు అందించి రైతులు కాలువలు, బోర్లు, బావుల్లోని నీటిని వినియోగించుకొని ఏడాదికి రెండు మూడు పంటలు పండించుకోవడానికి వీలు కల్పించి తద్వారా నియోజకవర్గాన్ని సస్యశామలం చేసి పండ్లతోటల సాగును సైతం ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపకల్పన చేశారు. ఈక్రమంలోనే గత 2019 ఫిబ్రవరిలో ప్రాజెక్టు నిర్వహణ ఏజెన్సీ మెఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఏజెన్సీ ఉరవకొండ మండలం ఆమిద్యాల దాదాపు 60 కోట్ల రూపాయలు, కూడేరు మండలం ఉదిరిపికొండ వద్ద కోటి రూపాయలు విలువైన బిందు సేద్యం పరికరాలను డంప్ చేసింది. అయితే ఆ తరువాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓడిపోగా ఈ క్రమంలో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం ఆర్థికపరమైన అంశాలతో ముడిపడిన వివిద ప్రాజెక్టులను నిలిపివేస్తూ మే నెలలో నిర్ణయం తీసుకోగా నాటి నుండి నేటి వరకు సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టు పరిస్థితి సైతం అగమ్యగోచరంగా మారిపోయింది. రాష్ట్ర ప్రభుత్వ నిధులను ఖర్చు పెట్టి కేంద్రం ద్వారా రీయంబర్స్‌మెంట్ పొందే ఈ ప్రాజెక్టు కొనసాగుతుందా లేక ఆగిపోతుందా అన్న విషయమై స్పష్టత కరువైంది. దీంతో కోట్ల రూపాయలు విలువ చేసే పరికరాలు నేడు ఎవ్వరికీ ఉపయోగపడకుండా మిలిగిపోవాల్సి వస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం సామూహిక బిందు సేద్యం ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే నిత్యం ప్రకృతి వైపరిత్యాల కారణంగా కరువు కాటకాలతో అవస్థలు పడుతున్న రైతాంగానికి ఎంతో ఊరట లభిస్తుందని పరిశీలకులు చెబుతున్నారు. ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.



# జిల్లా యువజన అధ్యక్షునిగా వాల్మీకి లోకేష్ కొనసాగింపు

**హిందూపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వైసిపి యువజన విభాగం నూతన కమిటీని ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. ఏడాదిన్నర కాలంగా ఆ పార్టీ జిల్లా యువజన అధ్యక్షునిగా వున్న హిందూపురంకు చెందిన వాల్మీకి లోకేష్‌ను మరోసారి కొనసాగించారు. ఇద్దరు ఉపాధ్యక్షులు, నలుగురు ప్రధాన కార్యదర్శులు, తదితరులతో మొత్తం 23 మందికి నూతన కమిటీలో స్థానం లభించింది.

# సమన్వయంతో విధులు నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయండి

## - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



ఏయిర్‌పోర్టులోని హెలీ ప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి, ఇతర అధికారులు, సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

**శ్రీసత్యసాయిజిల్లా, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి:**

అనంతపురంజిల్లా రాప్తాడు పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్రహన్ రెడ్డి పర్యటనను సమన్వయంతో విధులు నిర్వహించి ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా విజయవంతం చేయాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పందనకాన్ఫరెన్స్ హాలునందు ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం బందోబస్తుకై విచ్చేసిన డిఎస్‌పి, సిఐ, ఎస్‌ఐలకు సిఎం సెక్యూరిటీ అధికారి పి.ఎం.రాజుతో కలసి దిశానిర్దేశం చేశారు. సత్యసాయివిమానాశ్రయంలోని హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, పోలీసులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, సత్యసాయి విమానాశ్రయంతో పాటువైజంక్షన్, ధర్మశాల రామాలయం, కర్ణాటకనాగేపల్లి, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి, మామిళ్ళకుంట క్రాస్, గణేష్ సర్కిల్‌ప్రాంతాలో ఎక్కడెక్కడ బందోస్తు విధులునిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బృందాల, బాంబ్ స్క్వాడ్, బృందాలు, సెక్టర్ ఇంచార్జ్‌లు, రూట్ బందోబస్తు ఆఫీసర్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. ముఖ్యమంత్రి విమానాశ్రయం నుండి వెళ్ళే వరకు పోలీసు అధికారులకు కేటాయించిన పాయింట్లలో పూర్తిగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంల ఎఆర్‌డిఎస్‌పి విజయ్‌కుమార్, డిఎస్‌పిలు వాసుదేవన్, కంజక్షన్, శ్రీనివాసరావు, ఎస్‌బి సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఎస్‌బి ఎస్‌ఐ ప్రదీప్‌కుమాత్, సిఐలు, ఆర్ఐలు, ఎఎస్‌ఐలుపోలీస్ సిబ్బంది ఉన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకొని ముగ్గురు డిఎస్‌పిలు, 16 మంది సిఐలు, 10మంది ఎస్‌ఐలు, 93 మంది ఎఎస్‌ఐ/హెడ్‌కానిస్టేబుళ్ళు, 99 మంది పోలీసులు, మహిళా పోలీసులు 9 మంది, హోంగార్డులు 69 మంది, పుట్టపర్తి ప్రాంతంలో పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ధర్మవరం సబ్ డివిజన్‌లో డిఎస్‌పిలు ఇద్దరు, సిఐలు 5, ఎస్‌ఐ ఆరుగురు, స్పెషల్ పార్టీ, ఎఆర్ బలగాలను ఏర్పాటుచేశారు.

# రాజకీయ చరిత్రలో రాప్తాడు సిద్ధం సభ చారిత్రాత్మక ఘట్టంగా నిలవబోతోంది

- సీమబిడ్డగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవనున్న ప్రజలు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి తదితరులు

**అనంతపురం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త బ్యూరో**

సిద్ధం సభతో భీమిలిలో భయపెట్టాం.... దెందులూరులో దడ పుట్టించాం.. రాప్తాడులో జరిగే సిద్ధం సభ ద్వారా రఫ్ ఆడిస్తామని రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శనివారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు, మడకశిర నియోజకవర్గ సమన్వయ కర్త ఈరలక్కప్ప, ఏడిసిసి బ్యాంకు మాజీ అద్యక్షులు పామిడి వీరాంజినేయులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు రంగంపేట గోపాల్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడారు. రాప్తాడు సిద్ధం సభ రాజకీయ చరిత్రలో ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుంది. ఈసారి కూడా రాయలసీమలో వైఎస్ఆర్‌సిపిదే గెలుపు అన్నారు. ముఖ్యమంత్రి ఉపన్యాసం చరిత్రలో నిలిచిపోతుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చరిత్రలో రాప్తాడు సిద్ధం సభ మైలురాయిగా నిలిచిపోనుందని ఆయన వెల్లడించారు. సభకు లక్షలాది మంది కార్యకర్తలు తరలిరానున్నారు. ఇప్పటికే కార్యకర్తలందరూ కదం తొక్కుతున్నారు. జగనన్న మళ్లీ వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతుందనే భావన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, పేద బడుగు బలహీన వర్గాల్లో నెలకొంది. సీమ బిడ్డగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచేందుకు సిద్ధం సభకు తండోపతండాలుగా వచ్చేందుకు సిద్ధం అయ్యారని ఆయన వెల్లడించారు. రాయలసీమ ప్రాంతవాసుల కలలనునెరవేర్చే ఏకైకనాయకుడు వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి, సీఎం ప్రసంగం తర్వాత జగనన్న సైనికులు కదనరంగంలోకి దూకుతారని, ఎన్నికలయ్యేంత వరకు అదే ఊపుతో పని చేస్తారు అని ఎమ్మెల్యేవెల్లడించారు. రాయలసీమలో52కు52అసెంబ్లీసీట్లు గెలవబోతున్నాం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దివంగత మహానేత వైఎస్ఆర్ అకాల మరణం తర్వాత ఆయన తనయుడు జగనన్న రాష్ట్ర నేతగా ఎదగకుండా టిడిపి, కాంగ్రెస్‌పార్టీలు కలిసి కుట్రలుచేసి ఆయనను జైలుకు పంపారన్నారు. అయితే బంతిని నేలకు కొడితే ఎంత వేగంగా పైకి వస్తుందో అంతేవేగంగా జగనన్న జనంలోకి వచ్చారన్నారు. ఓటమి నిరాశ చెందకుండా ప్రజలతోనే ఉండి పాదయాత్ర చేసి నవరత్నాలు మేనిఫెస్టోను ప్రకటించి అధికారంలోకి వచ్చారన్నారు. మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లా భావించి ముఖ్యమంత్రి అయినతర్వాత 99శాతానికిపైగా అమలుచేశారు. విశ్వసనీయత, నిబద్ధత, నిజాయితీగలనాయకుడు మేనిఫెస్టో ప్రకటిస్తే జగన్‌మోహన్‌రెడ్డి ఉదాహరణే. ఈ విషయంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచారని ఆయన వెల్లడించారు. సిద్ధం సభలో సీఎం ఏమి మాట్లాడబోతున్నాడు. వచ్చే ఐదేళ్లకు ఏమి చేయబోతున్నాడనే ఉత్కంఠతో రాష్ట్రమంతా ఎదురు చూస్తున్నారని, సభలో సీఎం ప్రసంగాన్ని వినేందుకు రాప్తాడు నియోజకవర్గంతోపాటు జిల్లా నలుమూలల నుంచి వైఎస్ఆర్‌సిపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్తును అందిస్తాం

## - ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


సబ్ స్టేషన్లు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

**ధర్మవరం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా మండల పరిధలోని గొట్లూరు గ్రామంలో 2.60 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత కొనిన సంవత్సరాలుగా వర్షాలు కురవడంతో వ్యవసాయం బాగా అభివృద్ది చెందిందని, ఇందులో భాగంగా విద్యుత్ వాడకం కూడా అధికంగా పెరిగిందని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గానికి ఆర్‌డిఎస్‌ఎస్ స్కీం ద్వారా 150 కోట్లతో ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈస్క్రీన్ ద్వారా పాత ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న చోట కొత్త వాటితోపాటు పాతబడిన విద్యుత్ తీగల స్థానంలో కొత్త వాటిని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందనితెలిపారు. నాడుముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయం, రైతులపట్ల ఎంతో కృషిచేస్తున్నారని తెలిపారు. కీ.శే.వైఎస్ఆర్ ఆశీస్సులతో ముఖ్యమంత్రి జగన్ ఆలోచన మేరకు ప్రతి గ్రామానికి 24 గంటలపాటు త్రీ ఫేస్ కరెంటుట సరఫరా చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈలు నాగేంద్ర, శ్రీకాంత్‌రెడ్డి, ఏఈలు జానకీ రామయ్య, నజీరుద్దీన్ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, సర్పంచు పిట్ట నరసమ్మ, ఎంపిపి గిర్రక రమాదేవి, ఎంపిడిఓ మమతాదేవి, నాయకులు జి.మారుతి, కేతిరెడ్డి, పెద్దారెడ్డి, నాగలూరు మంజునాథరెడ్డి, మల్కాపురం శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలరెడ్డి నాయకత్వంలో పుంజుకుంటున్న కాంగ్రెస్

## - ఏపి పిసిసి అధికార ప్రతినిధి రామ్‌భూపాల్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏపి పిసిసి అధికార ప్రతినిధి రామ్ భూపాల్‌రెడ్డి

**కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలిగా వైఎస్.షర్మిలరెడ్డి పార్టీ పగ్గాలు చేపట్టడంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాభజమానం పొందుతూ పుంజుకుంటూ ఉందని వైఎస్.షర్మిలకు తోడుగా మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీమంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీకి విశేష ఆదరణ లభిస్తుంటే అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వణుకు పుడుతోందని అందుకే కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తమ రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి వైఎస్ఆర్‌సిపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అసత్య అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని పిసిసి అధికార ప్రతినిధి రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకుని జనం మెచ్చిన నేతగా విలువలకు కట్టుబడి రాజకీయ అరంగేట్రం చేస్తున్న నీలకంఠాపురం రఘువీరారెడ్డిని బ్రోకర్అనే పదాలు వాడి అసభ్యకరమైన బుద్దిని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చాటుకుంటున్నారని, వాస్తవానికి అధికారంలో మంత్రిగాఉన్న పెద్దిరెడ్డి తన నియోజకవ ర్గంలో ఇసుక మాఫజయా, భూదందాలు, ఎర్ర చందనం స్మగ్లింగ్ అక్రమ మద్యం, గంజాయి విక్రయాలు లాంటి అనేక అక్రమ కార్యక్రమాలు నిర్వహిస్తూ అక్రమ సంపాదన చేస్తూ ఉన్నట్లు ఆయన సొంత జిల్లా వాసులే బహిరంగంగా విమర్శిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోయువజన నాయకుడు ఉద్దీప్‌సింగ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కళ్యాణ్, మాల ఎర్రిస్వామి, దాదాఖలందర్, వివిధ మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరువకొమ్మ లక్ష్యానికి తూట్లు

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - మూడు నెలల ఆగండి సమస్యలన్నీ పరిష్కరిస్తాం - ఇంటింటికీ తిరుగుతూ వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరణ



**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

మరువకొమ్మ లక్ష్యానికి తూట్లు పొడవడం బాధాకరమని, మూడు నెలలు ఆగాలని నగరంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తామని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. శనివారం నగరంలోని 20వ డివిజన్‌ఐరన్‌బ్రిడ్జి దగ్గర నుంచి రెండవ రోజు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ప్రచారం ప్రారంభించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇంటి పట్టా కావాలని, ఇల్లు ఇవ్వాలని, మురుగు కాలవ సమస్యను పరిష్కరించాలని, ఇలా పలు రకాల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు నెలలు ఆగాలని నగరంఒలని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, గత ప్రభుత్వంలో ఎక్కడ నీటి సమస్య రాకుండా, పరిష్కరించామన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో నగరాభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని, మద్యం దోపిడి, ఇసుక దోపిడి, నిత్యావసర వస్తువుల అధిక ధరలతో ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు.

నగరంలో పర్యటిస్తున్న దృశ్యాలు


**టిడిపి ప్రభుత్వంతోనే నగరాభివృద్ధి సాధ్యమైంది :** అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే రెండు నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం రానుందని నగరంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతోపాటు, డంపింగ్‌యార్డును దూరంగా తరలిస్తామన్నారు. గత ప్రభుత్వంలోనే నగరాభివృద్ధి సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలార్ బాషా, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, డిస్కోబాబు, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్ చౌదరి, డాక్టర్ లక్ష్మి ప్రసాద్, మనోహర్, నారాయణస్వామి యాదవ్ రాజారావు, సుధాకర్ యాదవ్, మారుతికుమార్‌గౌడ్, గుర్రం నాగభూషణ, బంగినాగ, సుధాకర్‌నాయుడు, మార్కెట్ మహేష్, ముక్తియార్, తెలుగు మహిళలు స్వప్న, విజయ్‌శ్రీరెడ్డి, సంఘతేశ్విని, కృష్ణవేణి, సరల, జానకి, బోయ సరోజమ్మ, సుజాత, వసుంధర, హసీనా, షరీనా, మేడ మరణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# నాడు వైఎస్ఆర్.. నేడు వైఎస్.జగన్

- జన సునామి సభకు వేదిక కానున్న అనంత - లక్షలాది మందితో సిద్ధం సభకు విస్తృత ఏర్పాట్లు


అనంతపురం నగరంలో భారీగా ఏర్పాటు చేసిన సిద్ధం ఫ్లెక్సీలు


సభ వేదికపై మహిళా నేతలు సందడి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త**

నాడు దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాడు ముఖ్యమంత్రి హోదాలో అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తే.. నేడు ఆయన తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సైతం ముఖ్యమంత్రి హోదాలోనే జన సునామిని సృష్టించేలా సిద్ధం సభను అనంతపురం వేదికగానే నిర్వహిస్తుండటం ఆసక్తి కరంగా మారుతోంది. నాడు దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి అనంతపురం నగర సమీపంలో లక్షలాది మందితో నాటి ఎన్నికల ముందు భారీ బహిరంగ సభను నిర్వహించి రెండోసారి అధికారంలోకి నాటి కాంగ్రెస్ రావడానికి ఆ సభే నాదిగా నిలిచింది. నేడు అదే స్పూర్తితో వైఎస్ఆర్‌సిపి రెండోమారు అధికారంలోకి రావడమే లక్ష్యంగా అనంతపురం నగర సమీపంలోని రాప్తాడు వద్ద దాదాపు 200 ఎకరాల్లో సిద్ధం పేరిట భారీ బహిరంగ సభను ఆదివారం నిర్వహించబోతోంది. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి హాజరు కానున్న సమావేశానికి రాయలసీమ పరిధిలోని దాదాపు 50 నియోజకవర్గాల నుంచి వైఎస్ఆర్‌సిపి శ్రేణులు తరలి రానున్నారు. అందుకు తగ్గట్టుగా విశాలమైన సభప్రాంగణంతోపాటు పార్కింగ్ సౌకర్యాన్ని కూడా అధినాయకులు సిద్ధం చేశారు. ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండు రోజుల పాటు ఇక్కడే మకాం వేసి సిద్ధం సభ ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. రానున్న ఎన్నికల్లో రాయలసీమలో అన్ని స్థానాలు కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు రాప్తాడు సిద్ధం సభ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సన్నద్ధం చేయనున్నారు. అంతేకాకుండా రాప్తాడు సభలోనే మేనిఫెస్టో కూడా వెల్లడిస్తారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసేందుకు మేనిఫెస్టో దోహదం పడుతున్న ఆశాభావం పార్టీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు. గత ఐదేళ్లలో అర్హత ప్రామాణికంగా కులాలు, మతాలు పార్టీలు చూడకుండా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వైసీపీ ప్రభుత్వంలో అందించడంతో లబ్ధిపొందిన ప్రజలంతా వైసీపీని ఆదరిస్తారన్న ధీమా ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతోంది. దీనికి తోడు రానున్న ఎన్నికలకు సంబంధించి రాప్తాడులో విడుదల చేసే మేనిఫెస్టో అదనపు బలం చేకూర్చు తుందన్న అభిప్రాయం ఆ పార్టీ నేతల్లో వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి రాయలసీమ జిల్లాల్లో అభ్యర్థుల ఎంపిక దాదాపు కొలిక్కివచ్చిన నేపథ్యంలో రాప్తాడు సిద్ధం సభకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసేందుకై ఎమ్మెల్యేలతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఖరారైన నేతలు జన సమీకరణలో నిమగ్నమయ్యారు. భారీ బహిరంగ సభకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సైతం పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఏది ఏమైనా రాప్తాడు సభ గతంలో జరిగిన ఏలూరు, భీమిలి సభలకు మించి రాప్తాడు సభను విజయవంతం చేసి రాయలసీమ సత్తాను చాటాలన్న సంకల్పంతో ఆ పార్టీ నేతలు విస్తృత ఏర్పాట్లు చేపట్టడంతో లక్షలాది మందితో రాప్తాడు జన సంద్రంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# పటిష్ట బందోబస్తు చేపట్టండి

## అనంతపురం ఎస్పీ అన్బురాజన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్ ,సమావేశంలో పాల్గొన్న విధులకు విచ్చేసిన పోలీసులు

**అనంతపురం, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త ప్రతినిధి**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాప్తాడు పర్యటనలో నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు చేపట్టాలని ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశించారు. సీఎం బందోబస్తు విధులకు విచ్చేసిన పోలీసు అధికారులతోమ ఎస్పీ శనివారం రాప్తాడు పోలీసుస్టేషన్ సమీపంలో ప్రేత్యేకంగా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేళారు. హెలీప్యాడ్, సభాస్థలి, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్, తదితర విధులలో ఏమీ చేయాలో ఏమీ చేయకూడదో పలుసూచనలు చేశారు. సీఎం జిల్లా పర్యటన ప్రశాంతంగా ముగిసేలా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అనంతపురం, కడప, చిత్తూరు, నంద్యాల జిల్లాల అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, లక్ష్మీనారాయణరెడ్డి, కృష్ణారావు, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, పలువురు డీఎస్పీలు, సిఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.